# శవపేటికలో హస్తం

అది 1890 వ సంవత్సరం...

ఈజిప్టులోని శ్రీమంతుల్లో ఒకరైన షేక్ వహాబ్‌కు చెందిన రమణీయసౌధం...

ఆ భవనం చుట్టూ అందమైన ఉద్యాన వనాలు ఉన్నాయి. భవనంలో అడుగడుగునా యజమాని కనుసన్నలలో సేవకులు... విలువైన వస్తువులతో ఆ భవనం అలంకరించబడి ఉంది.

ఆ భవనంలో ఒక గదిలో షేక్ వహాబ్ జ్వరంతో బాధపడుతున్నాడు. ఒక్కోసారి జ్వరం చాలా ఎక్కువగా ఉంటున్నది. కానీ త్వరలోనే నార్మల్‌కు వస్తున్నది. జ్వరం తగ్గిందని అతడు సంతోషించే లోపలే అది మళ్ళా తిగరబెట్టి, చలితో అతడు వణికి పోతున్నాడు. షేక్ వహాబ్, తనకు తెలిసిన డాక్టర్లందరినీ సంప్రదించాడు. కానీ ప్రయోజనం కలగలేదు. అకస్మాత్తుగా అతడికి 'కౌంట్ లూయిస్ హామన్' పేరు గుర్తుకొచ్చింది. లండన్‌కు చెందిన హామన్‌కు సైకోథెరపిస్టుగా, తాంత్రికుడిగా ఎంతో పేరున్నది.

షేక్ రాజప్రాసాదంలోకి అడుగుపెట్టాడు హామన్.

సేవకులు అతడ్ని షేక్ వద్దకు తీసుకెళ్ళారు.

భవనం లోపల ఒకచోట బెడ్ మీద షేక్ వహాబ్ నీరసంగా కదలలేని స్థితిలో కనిపించాడు. రోగిని శ్రద్ధగా పరీక్షించాడు హామన్. అని మలేరియాకు చెందిన లక్షణాలుగా అతడికి అర్థమైంది.

'మైడియర్ వహాబ్!... మీరు త్వరలోనే కోలుకుంటారు' ధైర్యం చెప్పాడు. చికిత్స మొదలుపెట్టిన కొద్ది రోజుల్లోనే వహాబ్‌కు పూర్తి ఆరోగ్యం చేకూరింది. షేక్ ఆనందానికి అంతులేదు.

"మిస్టర్ హామన్!... మీకు ఏమిస్తే ఋణం తీరుతుందో నాకు తెలియటం లేదు..."

"డాక్టరుగా ప్రసిద్ధి పొందిన హామన్‌కు డబ్బుకు కొరత లేదు. కాబట్టి తన ప్రాణదాతకు ఏదైనా అపూర్వమైన వస్తువు ఇస్తే బాగుంటుంది..."

అతడి మనస్సులో ఒక ఆలోచన మెదిలింది.

అతడి ఆజ్ఞతో— సేవకులు ఒక వస్తువును మోసుకుంటూ అక్కడికి తీసుకొచ్చారు. దాని మీద ఖరీదైన ఒక వస్త్రం కప్పి ఉంది. షేక్ వహాబ్ ఆ వస్త్రాన్ని తొలగించగానే కనిపించిన వస్తువును చూసి హామన్ ఆశ్చర్యపడ్డాడు.

అది బంగారంతో చెయ్యబడిన ఒక చిన్న శవ పేటిక.

పెట్టె మూత తెరిచాడు షేక్.

"ఓ మైగాడ్!"... లోపల దృశ్యానికి కలవరపడ్డాడు హామన్.

ఆ పెట్టెలో మమ్మీగా మార్చబడిన ఒక చెయ్యి ఉంది.

"మైడియర్ వహాబ్!... ఇది మీకెలా వచ్చింది?"

షేక్ మనస్సు ఒక్కసారిగా గతంలోకి వెళ్ళింది. చిన్నగా చెప్పటం మొదలు పెట్టాడు—

"దాదాపు 3200 సంవత్సరాల క్రితం ..."

ఈజిప్టు చక్రవర్తి 'అఖ్‌నాటన్' రాజమందిరం అది...

ప్రఖ్యాతి చెందిన ఈజిప్షియన్ చక్రవర్తి 'టూటన్‌ఖేమెన్' కు మామగారు. క్రీస్తు పుట్టటానికి కొద్ది సంవత్సరాల ముందుగా పరిపాలన చేసాడు.

మందిరం లోపల బంగారంతో చేసి రత్నాలు పొదిగిన ఆసనాలు శోభాయమానంగా మెరిసిపోతున్నాయి. ఖరీదైన మెత్తని తివాచీలు మందిర మంతటా పరిచి ఉన్నాయి. సాయుధులైన సైనికులు కీలక ప్రదేశాల్లో చిమ్మకత్తులతో కాపలా కాస్తున్నారు. మందిరం లోపల చక్రవర్తి 'అఖ్‌నాటన్', రాకుమారి 'అడ్లినా' మధ్య మతపరమైన చర్చలు జరుగుతున్నాయి. వారి వాదనలు ఎంతకూ ఒక కొలిక్కి రావటం లేదు. చక్రవర్తికి తన కుమార్తె అలా వాదించటంవల్ల ఆగ్రహం కలుగుతున్నది. హఠాత్తుగా రాకుమారి అతడి వాదనను ఖండిస్తూ ఒక వ్యాఖ్య చేసింది. పరాజయాన్ని అంగీకరించలేని చక్రవర్తి ఉగ్రుడై పోయాడు.

"అడ్లినా!... తండ్రి అనే గౌరవం కూడా లేకుండా నువ్వు నా వాదనలను తీసిపారేస్తున్నావ్!... దీనికి శిక్ష ఏమిటో తెలుసా?..." హూంకరించాడు.

GHOST STORY

"శాస్త్ర చర్చలకు కోపం తెచ్చుకోవాల్సిన పనేముంది నాన్నగారూ?..."

"అడ్లినా!... నేను చక్రవర్తిననే సంగతి మర్చిపోతున్నావ్. దీనికి శిక్షగా, నీ మరణానంతరం నీకు స్వర్గ ప్రవేశం లభించకూడదని శాసిస్తున్నాను."

ఆ మాటలకు అడ్లినా విస్తుపోయింది.

చక్రవర్తికి కూడ— శిక్ష విధించిన తరువాత దాన్ని ఎలా అమలు పరచాలో అర్థం కాలేదు. ఎందుకంటే ఆయన ఈజిప్టు దేశానికి మాత్రమే చక్రవర్తి, చనిపోయిన తరువాత సంఘటనలను ఎలా శాసిస్తాడు?

తన మాట నెగ్గించుకోవాలన్న పంతంతో ఉన్న 'అఖ్‌నాటన్' మతాధికారులను పిలిపించాడు. మొదట్లో వారికి కూడ ఆ శిక్ష ఎలా అమలుపరచాలో అర్థం కాలేదు. చివరకు వాళ్ళకు ఒక ఆలోచన వచ్చింది.

మహావాది హనుమంతరాయలు

"ప్రభూ! అపవిత్రమైన శరీరంతో ఉన్న వాళ్ళకు స్వర్గ ప్రవేశం లభించదు. ఇది మన శాస్త్రాల్లో చెప్పబడింది కూడా..."

"అయితే రాకుమారి అడ్లినాను మానభంగం చేసి, అపవిత్రురాల్ని చెయ్యండి. ఆమె కుడిచేతిని ఖండించి భూమిలో పాతిపెట్టండి."

"నాన్నగారూ!... ఇది చాలా అన్యాయం..." దుఃఖంతో ఆక్రోశించింది అడ్లినా.

చక్రవర్తి మనస్సు కరగలేదు.

లేడిపిల్ల మీదకు దూకే తోడేళ్ళలా మతాధికారులు రాకుమారి మీద విరుచుకు పడ్డారు. ఆమె ఒంటి మీద ఉన్న దుస్తులు చిందర వందర అయిపొయ్యాయి. సూర్యచంద్రులు కూడ చూడని ఆమె సౌందర్యాన్ని వాళ్ళు నిర్దాక్షిణ్యంగా అనుభవించారు. ఇక మిగిలిన పని చేతిని ఖండించటమే.

నిస్సహాయంగా వాలిపోయి ఉన్న రాకుమారి కుడి చేతిని బలంగా కదలకుండా పట్టుకున్నారు.

సైనికుడి చేతిలోని వాడి ఖడ్గం గాలిని సర్రున కోస్తూ కిందకు దిగింది...

ఒక్క వేటుతో రాకుమారి చెయ్యి తెగి కింద పడింది.

చుట్టూ ఉన్న వారి మీద రక్తం చింది భీభత్సంగా తయారైంది.

"ఈ చెయ్యిని తీసుకెళ్ళి 'కింగ్స్‌వేల్' లోని స్మశానంలో పాతిపెట్టండి" కర్కశంగా అన్నాడు చక్రవర్తి.

రాకుమారి అడ్లినా కుడిచెయ్యిని కొన్ని రసాయనాలతో 'మమ్మీ'గా మార్చి— బంగారంతో చేసిన చిన్న శవపేటికలో ఉంచారు. చక్రవర్తి మరణించిన తరువాత అతడి పక్కనే ఆ పేటిక సమాధి చెయ్యబడింది.

వర్తమానంలోకి వచ్చిన షేక్ వహాబ్ కళ్ళు చెమ్మగిల్లాయి.

మిస్టర్ హోప్స్!.. ఇదీ ఆ రాకుమార్తె విషాద గాథ. తరతరాలుగా ఎంతో మంది చేతులు మారిన ఈ శవపేటిక నీ దగ్గరకు చేరింది. ఎన్నో వందల సంవత్సరాల క్రిందటి ఈ అపురూపమైన కానుక, మీ దగ్గర ఉండటం సమంజసం అని నా అభిప్రాయం".

హోమన్ ఆ స్వర్ణ పేటికను తీసుకొని లండన్‌కు వచ్చేసాడు. తన దగ్గర ఉన్న ఆ చారిత్రక వస్తువును లండన్‌లోని నేషనల్ మ్యూజియంకు కానుకగా ఇవ్వాలని భావించి హోమన్ వారికి లెటర్ రాశాడు. కానీ ఆ రోజుల్లో అటువంటి పురాతన వస్తువులను మ్యూజియంలో కాపాడే ఆలోచన ఎవరికీ లేదు. అందువల్ల నేషనల్ మ్యూజియం ఎటువంటి ఆసక్తి చూపించలేదు. చేసేది లేక కౌంట్ లూయిస్ హోమన్ ఆ స్వర్ణ పేటికను తన ఇంట్లో అలమర్లో పెట్టి తాళం వేసాడు.

ముప్పై రెండు సంవత్సరాలు గడిచాయి..

అది 1922 అక్టోబర్...

హోమన్ ఒక రోజు అలమర తెరిచి, కొన్ని ముఖ్యమైన పేపర్లకోసం వెతుకుతున్నాడు. అలమరలో ఒక పక్కన శవపేటిక కనిపించింది. 1890లో దాన్ని అలమర్లో ఉంచిన తరువాత అతడు మళ్ళీ తెరిచి చూడలేదు. అందులో ఉన్న చెయ్యి పరిస్థితి ఎలా ఉందో చూడాలనిపించిదతనికి.

ఆత్రంగా పెట్టె తెరిచాడు.

ఆశ్చర్యంతో, భయంతో అతడి శరీరం గగుర్పాటు చెందింది.

రంగుని కోల్పోయి ముడతలు పడిన ఆ చేతికి, 3200 సంవత్సరాల తరువాత తాజా చర్మం ఏర్పడి, జీవకళ కనిపిస్తున్నది. ఎన్నో శతాబ్దాల క్రితం ఖండించబడిన ఆ చేతి మీద, మృదువైన బంగారు రంగు రోమాలు పెరుగుతున్నాయి. ఆ చెయ్యిని అలా పెట్టెలో వదిలి ఉంచకూడదనిపించింది హోమన్‌కు. తన భార్యతో సంప్రదించిన తరువాత, రాచ మర్యాదలతో ఆ చేతికి అంత్యక్రియలు జరిపించాలనుకున్నాడు.

దీనికి 1922 అక్టోబర్ 31వ తేదీని ముహూర్తంగా నిర్ణయించుకున్నాడు. ఆ రోజు



తన ఇంట్లో అగ్నిని రగిల్చి, భక్తి శ్రద్ధలతో ఆ వేతిని అగ్నిలో ఉంచాడు.

భార్యతో సహా అగ్ని, ముందు నిలబడి, డెడ్ అనే ఈజిప్షియన్ గ్రంథాన్ని పఠించటం మొదలుపెట్టాడు.

పుస్తకం పూర్తి కాగానే భయంకరమైన శబ్దంతో ఆ ఇల్లు కంపించి పోయింది.

ఒక్క సారిగా మొత్తం ఇల్లంతా చీకటై పోయింది.

ఇంటి తలుపు దానంతటదే తెరుచుకొని విసురుగా గోడను ఢీ కొట్టింది. రూమ్‌లో తీవ్రమైన చలిగాలులు వీచటం మొదలుపెట్టి, హోమన్ దంపతులు చలితో వణికి పొయ్యారు. వాళ్ళిద్దరూ రూమ్‌లో చెరొక పక్క పడిపొయ్యారు.

వాళ్ళిద్దరూ లేవటానికి చిన్నగా ప్రయత్నిస్తుండగా, ఒక అందమైన యువతి అగ్ని ముందు ప్రత్యక్షమయింది.

ఆమె పొడుగ్గా ఉండి దివ్యమైన వస్త్రాలు, ఆభరణాలు ధరించి ఉంది. ఫాలభాగం మధ్యలో ఒక స్వర్ణ సర్పం మెరుస్తున్నది. ఆమె ధరించిన వస్త్రాలు నేలను తాకుతున్నాయి. ఆమె కుడి చెయ్యి ఉండాల్సిన చోట మొండిగా ఉంది. ఆమె ముందుకు వంగి, అగ్నిలో ఉంచబడిన చెయ్యిని అందుకొని మాయమైపోయింది.

భయంతో, ఆశ్చర్యంతో హోమన్‌కు, అతడి భార్యకు నోటమాట రాలేదు. ఈ అద్భుత సంఘటన గురించి హోమన్ తన మిత్రుడు లార్డ్‌కాపురవాన్‌కు రాశాడు. అతడు గొప్ప పురావస్తు శాస్త్రజ్ఞుడు.

ఎన్నో చారిత్రక ప్రదేశాల్లో తవ్వకాలు జరిపించాడు. హోమన్ ఉత్తరం అందిన నాలుగు రోజులకు కామరవాన్, ఈజిప్టుకు వెళ్ళటానికి నిశ్చయించుకున్నాడు

చక్రవర్తి 'టూటన్‌ఖేమన్' మమ్మీని అతడు ఈజిప్టులో కనుక్కున్నాడు. కాని ఇది జరిగిన కొద్ది కాలానికే, అతడు అతడి బృందం మొత్తం ఒక ప్రమాదంలో దుర్మరణం చెందారు.

●

# జగమంతా వింతలమయం _ శర్మాజీ

## వయసు చూస్తే ఆరు, కారు డ్రైవింగ్ జోరు



వయసు పెరిగి, ఎంతో అనుభవం ఉన్న పెద్దలు కూడా రోడ్డు మీద సైకిలు నడపటానికి కూడా కష్టపడుతూ, భయపడుతుంటారు. అంతగా ట్రాఫిక్ పెరిగిపోయిన రోజులివి. మనం జాగ్రత్తగా వున్నా, అవతలి వాళ్ళు జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారన్న నమ్మకం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో హైద్రాబాద్ నగరానికి చెందిన ఆరు సంవత్సరాల మాస్టర్ రుత్విక్, మారుతి కారును అవలీలగా నడిపేస్తూ 'ఔరా' అని అనిపిస్తున్నాడు. వివిధ జాతీయ రూట్లలో బయలుదేరి తిరుమలకు వెళ్ళి, తిరుమల నుంచి హైద్రా బాద్‌కు 1128 కి.మీ దూరాన్ని సాధించి, జాతీయ స్థాయిలో ఎక్కువ దూరం కారు నడిపిన బాలుడిగా రుత్విక్ రికార్డును సొంతం చేసుకొంటున్నాడు. నగరంలోని ఆల్ సెయింట్ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్న ఈ బాలుడు వయసుతో పాటు, ఎన్నో రికార్డులు సాధించి మన నగరానికి పేరు తేవాలని కోరుకొందాము.

---

## సంకరజాతి విమానం

"అటూ, ఇటూ కాని మనుషుల్ని చూశాం. ఎన్నో ప్రయోగాలతో కనిపెట్టిన సంకరజాతి మొక్కల్ని చూశాం. కానీ విమానాలలో పంకర జాతి ఏంటి" అని వింతగా చూస్తున్నారా! ఇదొక కొత్త విజయం అంటున్నారు సోవియట్ ఇంజనీర్లు. రవాణా సౌకర్యానికి అనుకూలంగా వుండేందుకు అటు విమానం, ఇటు ఓడా కాని మధ్య రకాన్ని కనిపెడ్తున్నారు వారు.

సోవియట్, సింగపూర్ జాయింట్ వెంచర్ క్రింద "ఎయిర్ కన్వర్షన్ ఫార్ ఈస్ట్" సంస్థ వారు ఈ కార్యక్రమంలో వున్నారు. దానిని "సుగోప్లేన్" అని పిలుస్తారట. అది విమానమంతా వేగంగా నీటి మీద ఎగురుతూ వెళ్తూ, ఓడకున్న సదుపాయాలన్నీ కలిగి, ఎటువంటి వాతావరణ పరిస్థితులకు చలించక, నీటి మీద, నేల మీద రవాణా సౌకర్యాన్ని నిర్వహించగలదట! ఇది విమానం కన్నా 33 నుంచి 50 పర్సెంట్ వరకు ఆదా కల్పిస్తుందట! అదే గాకుండా సామానుతో బాటు ముప్పయి నుంచి నలభై మంది సునాయాసంగా గమ్యానికి చేరుస్తుందట!

## ఆట బొమ్మల "లైబ్రరీ"

గ్రంథాలయాలలో ఎలాగైతే "పుస్తకాలను చదువుకొంటూ, చింపుకొంటూ, పిచ్చి పిచ్చి గీతలు గీసేస్తూ" ఆనందపడుతున్నామో, అలాగే చిన్నపిల్లలు ఆడుకొనేందు కావలసిన ఆట బొమ్మల 'లైబ్రరీ'లు ఉన్నాయని చాలా తక్కువ మందికి తెలుసనుకుంటాను. కొన్ని వందల రకాల ఆట బొమ్మలుంటాయి అందులో. పుస్తకాల మాదిరిగా ఆ బొమ్మలతో అక్కడే ఆడుకోవచ్చు. సభ్యత్వం తీసుకొని, ఇంటికి తెచ్చుకోవచ్చు. ఇటువంటి లైబ్రరీని మొట్టమొదటి సారిగా ఇండియాలో ఏర్పాటు చేసి ఇరవై ఆరు సంవత్సరాలు అవుతోంది. ఆ ఘనత కాలిఫోర్నియాలో స్థిరపడిన భారతీయ పారిశ్రామిక వేత్త అయిన "వీరేంద్ర ఆధియా"కు చెందుతుంది. 1965 మొట్టమొదట ఢిల్లీలో ఆయన స్థాపించారు. ఈనాడు మద్రాసు, కలకత్తాలలో ఎక్కువ లైబ్రరీలు ఉన్నాయి. బొంబాయి, బెంగుళూరు, హైద్రాబాద్‌లలో అయిదు చొప్పున ఉన్నాయి. ప్రతీరోజు ఎన్నో రకాల ఆట బొమ్మలు పుట్టుకొస్తున్న ఈ రోజుల్లో, ఇటువంటి ఆట వస్తువుల 'లైబ్రరీలు' పిల్లల పాలిట వరాలే!